సంక్షేమానికి రూ.15.68 కోట్లు



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ప్రతి పేద కుటుంబానికి మేలు జరిగిందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చెప్పారు. ఒక్క మర్రిపాడు గ్రామంలోనే నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా రూ.15.68 కోట్లును అందజేస్తే.. ఇందులో నేరుగా లబ్ధిదారుల ఖాతాకు రూ.11.27 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.4.38 కోట్లు అందజేసినట్లు వివరించారు. మంగళవారం మర్రిపాడులో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విక్రమ్‌రెడ్డికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. తొలుత ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు భారీ క్రేన్‌తో ఏర్పాటు చేసిన గజమాలతో ఎమ్మెల్యే మేకపాటిని సత్కరించారు. ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మర్రిపాడు పంచాయతీలో ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అభివృద్ధి పనుల కోసం అందించినట్లు వివరించారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా ఇప్పటి వరకు 26 బోర్ల ఏర్పాటుకు రూ.10 లక్షలు అందజేసినట్లు, ఎన్‌ఆర్‌జీఎస్ ద్వారా రూ.1.28 కోట్లు, ఎంపీ నిధుల కింద రూ.5 లక్షలతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. జగనన్న లే అవుట్ల ద్వారా 498 మందికి, సొంత స్థలం కలిగిన వారికి 8 మందికి లబ్ధి చేకూరినట్లు వివరించారు. విద్యాభివృద్ధి కోసం జగనన్న 25 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసినట్లు వివరించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం, ఎన్‌ఆర్‌జీఎస్ పథకాల ద్వారా మంజూరైన రూ.70 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేకపాటి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, బాబునాయుడు, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణ, చంద్రా నారాయణస్వామి, మౌలాలి, రమేష్, సుధాకర్ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

పనులు రూ.కోట్లల్లో.. రూ.లక్షల్లో అవినీతి

- కేవలం రూ.47.765 రికవరీకి ఆదేశించిన అధికారులు
- అధికారులను నిలదీసిన నాయకులు
- సభలో కనిపించని ఉపాధి కూలీలు



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

వరికుంటపాడు: ఉపాధి హామీ పథకం పనుల్లో డొల్లతనం కనిపిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం అధికారులు ప్రజావేదిక సభ నిర్వహించారు. మండలంలో రూ.8 కోట్లతో ఉపాధి పనులు చేపట్టగా సోషల్ ఆడిట్ బృందం క్షేత్రస్థాయిలో పనులపై తనిఖీలు నిర్వహిస్తే రూ.లక్షల్లో అవినీతి జరిగినట్లు నిర్ధారించినా.. కేవలం రూ.47 వేలు మాత్రమే రికవరీ విధించారన్నారు. ఉపాధి హామీ అధికారులు చేసిన తప్పుడు తీర్మానాలపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సంతకాలను ఫోర్జరీ చేశారని, ఒక్క ఉపాధి కూలీ కూడా ప్రజావేదిక సభకు రాకపోవడం దారుణంగా ఉందని, ఇలాంటి వేదికను తామెప్పుడూ చూడలేదని అధికారుల తీరుపై మండిపడుతూ కాంచెరువు సర్పంచ్ భర్త, వైఎస్సార్‌సీపీ నేత మండలపు తిరుపతినాయుడు ప్రజావేదిక సభలో డ్వామా పీడీ వెంకట్రావుకు ఫిర్యాదు చేశారు. పీడీ వెంకట్రావు విచారణ జరిపి సంతకాలు ఫోర్జరీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు. మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ప్రజావేదికలో రూ.8.71 కోట్ల విలువ చేసే పనులు చేపట్టగా పలు పంచాయతీల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల మస్టర్లలో సంతకాలు లేని కారణంగా ఎంబుక్‌ల్లో పనుల కొలతలు సరిగా నమోదు చేయని కారణంగా రూ.47,765 రికవరీ విధించినట్లు పీడీ తెలిపారు. రికవరీ నగదును బాధ్యులు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ వేదిక సభలో ఎంపీడీఓ శ్రీదేవి, ఏపీడీ గాయత్రీదేవి, అంబుడ్స్‌మెన్ వెంకటేశ్వర్లు, కిషోర్‌బాబు, ఎస్‌ఆర్పీ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



ఉదయగిరి: శిబిరంలో మందులను పరిశీలిస్తున్న కన్వీనర్, ఎంపీడీఓ, తదితరులు



చేజర్ల: ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



సోమశిల: జగనన్న ఆరోగ్యసురక్షలో అధికారులు



ఆత్మకూరురూరల్: రోగులను పరీక్షిస్తున్న మహిమలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అనూషా

ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకంగా రెండో విడత నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం కొండాయపాళెం సచివాలయ పరిధిలోని గానుగపెంటపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సురక్ష కార్యక్రమంలో వైద్య నిపుణులు పాల్గొని ఉచితంగా వైద్యసేవలు అందించి మందులు పంపిణీ చేస్తారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య ఖర్చులను రూ.5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ శిబిరంలో వైద్య నిపుణులు 614 మంది రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.వరలక్ష్మి, ఎంపీడీఓ డీ.ఈశ్వరమ్మ, వైద్యులు ఎం.శివకల్పన, షంషుద్దీన్, అనుసిత్తా, కార్యదర్శులు నాగూర్‌బీ, వెంకట్, హెచ్‌ఈ వెంకటసుబ్బయ్య, సీహెచ్‌ఓ శివకుమారి, స్థానికులు జి.శ్రీనివాసులురెడ్డి, ఎస్.శ్రీరాములు, ఎం.వెంకటమ్మ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

చేజర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అత్యాధునిక వైద్యం లభిస్తుందని అధికారులు, నాయకులు అన్నారు. మండలంలోని ఏటూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రోగులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేశారు. రోగులకు కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి త్వరలో కంటి అద్దాలు ఇస్తామన్నారు. 535 మంది రోగులను పరీక్ష చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, సర్పంచ్ కే నాగభూషణమ్మ, పంచాయతీ సెక్రటరీలు రాజేష్, శ్రీకాంత్, వైఎస్సార్‌సీపీ నేత రఘురామిరెడ్డి, వైద్యులు నవీన్, జ్యోతి, వెంకటచలపతి, షేక్ షాలుద్దీన్, శైలజ పాల్గొన్నారు.

500 మందికి వైద్య పరీక్షలు

సోమశిల: అనంతసాగరం మండలం దేవరాయపల్లి సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 ఎంపీడీఓ షేక్ తాజ్‌మస్రూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి ఉచిత వైద్యసేవలు, కళ్ల సమస్యలు ఉన్న వారికి అద్దాలను అందజేస్తున్నారన్నారు. దేవరాయపల్లి సచివాలయం పరిధిలో 500 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ రమీజాబేగం, సచివాలయ కన్వీనర్ సీహెచ్ కృష్ణారెడ్డి, డాక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, శ్రావణి, స్పెషలిస్టు వైద్యులు, గ్రామ ఏఎన్‌ఎంలు కె దానమ్మ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

454 మందికి వైద్య పరీక్షలు

ఆత్మకూరురూరల్: మండలంలోని రామస్వామిపల్లిలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో 454 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మహిమలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అనూషా ఆధ్వర్యంలో వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు, చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించి 67 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వివిధ విభాగాలకు సంబంధించి స్పెషలిస్ట్ వైద్యులు అబీబ్, దేవానంద్, రేష్మా వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖకు చెందిన ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శి కార్తీక్, వీఆర్‌ఓ రమణయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సాధిక్ హుస్సేన్

ఆత్మకూరు: ఆత్మకూరుకు చెందిన 'పెన్‌కాక్ సిలాట్' క్రీడాకారుడు సాయికిరణ్‌కు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు అవకాశం వచ్చింది. అయితే అతని ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న విషయం తెలుసుకున్న బీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారకనాథ్ రెడ్డి క్రీడాకారుడు సాయికిరణ్‌కు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. సాయి కిరణ్ మార్షల్ ఆర్ట్స్‌లోని ఒక భాగమైన పెన్‌కాక్ సిలాట్ క్రీడలో ఇప్పటికే జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించాడు. దక్షిణ భారత స్థాయిలో నాలుగు బంగారు పతకాలు, ఒక కాంస్య పతకం, ఒక వెండి పతకం సాధించాడు. మరోసారి జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు అతనికి అవకాశం వచ్చింది.

క్లుప్తంగా

తాగునీటి ప్లాంట్‌ను పరిశుభ్రంగా ఉంచాలి



ఆత్మకూరులో తాగునీటి సరఫరా ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్, తదితరులు

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపాలిటీకి తాగునీటిని సరఫరా చేసే ప్లాంట్ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా అన్నారు. పట్టణంలోని తాగునీటి ప్లాంట్‌ను వైస్ చైర్మన్ షేక్ సర్దార్, మున్సిపల్ జేఈ ప్రసాద్‌తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఇటీవల తాను తాగునీటి ప్లాంట్‌ను పరిశీలించగా, ప్లాంట్ ఆవరణలో చెత్తాచెదారం పేరుకుని ఉండడం, నిర్వహణ సక్రమంగా లేకపోవడం గమనించి, సంబంధిత సిబ్బందిని హెచ్చరించి రెండు రోజుల వ్యవధిలో ప్లాంట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించామన్నారు. అనంతరం ఇప్పుడు పరిశీలనకు వచ్చినట్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో సిబ్బందిని అభినందించారు. తరచూ పరిశీలనకు వస్తానని తెలిపారు. ఆయన వెంట ఆర్‌ఐ ఖాసీం, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

కారు అదుపు తప్పి బోల్తా



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై విశ్వనాథరెడ్డి

మర్రిపాడు: ఎదురుగా వస్తున్న లారీ ఒక్కసారిగా పైకి రావడంతో దానిని తప్పించే క్రమంలో కారు బోల్తా పడిన ఘటన జిల్లా సరిహద్దు ప్రాంతంలో మంగళవారం జరిగింది. అయితే ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారి సురక్షితంగా బయట పడ్డారు. సమాచారం అందుకున్న ఎస్సై విశ్వనాథరెడ్డి సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

మేకపాటిని కలిసిన దొంతు శారద



రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న శారద

ఉదయగిరి: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని మంగళవారం ఉదయగిరిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద మర్యాద పూర్వకంగా కలిశారు. ఉదయగిరిలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు. ఈ భవనాన్ని ఎప్పుడు ప్రారంభించాలనే అంశంపై రాజగోపాల్‌రెడ్డి చర్చించారు. ఈ నెలాఖరులో గ్రంథాలయ భవనం ప్రారంభించాలని నిర్ణయించారు.

తెలుగు అధ్యాపకుడికి డాక్టరేట్



హజరత్తయ్య

ఉదయగిరి: వరికుంటపాడు మండలం జడదేవికి చెందిన టి.హజరత్తయ్యకు ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేశారు. వైఎస్సార్ జిల్లాకు చెందిన సుప్రసిద్ధ కథా రచయిత రాచమల్లి రామచంద్రారెడ్డి 'కాల్పనిక సాహిత్యం–పరిశీలన' అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. ప్రస్తుతం ఈయన కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.

కార్మికులతో ఒప్పందానికి జీఓ ఇవ్వండి

ఆత్మకూరు: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో వారి మధ్య కుదుర్చుకున్న ఒప్పందాలను జీఓ రూపంలో విడుదల చేయాలని ఆత్మకూరు మున్సిపల్ కార్మికులు కమిషనర్ ఫజులుల్లాకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తొలుత మున్సిపల్ కార్మికులు కార్యాలయం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు బి హజరత్తయ్య, జే నాగరాజు, టి నాగార్జున, చిన్నా, కిరణ్, వెంకటేశ్వర్లు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ఉదయగిరి: మండలంలోని కృష్ణంపల్లిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న తుపాకుల లక్ష్మీదేవిని ఎస్సై ఇంద్రసేనారెడ్డి మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద నుంచి 4 క్వార్టర్లు, 2 ఫుల్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం కోర్టుకు హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యశ్రీ కార్డులు నూరు శాతం పంపిణీ చేయాలి

వరికుంటపాడు: మండలంలోని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రభుత్వం మంజూరు చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను నూరు శాతం పంపిణీ చేయాలని పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖరరాజు సూచించారు. ఆయన మంగళవారం వరికుంటపాడు గ్రామ సచివాలయ పరిధిలో జరుగుతున్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 6,500 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరయ్యాయన్నారు. ఇప్పటి వరకు 5,100 కార్డులు పంపిణీ చేశామన్నారు. మిగిలిన కార్డుల్లో వలస వెళ్లిన వారు, చనిపోయిన వారిని మినహాయించి మిగతా వారికి పంపిణీ చేసి నూరు శాతం సాధించాలన్నారు. కార్డు పంపిణీ చేసి బయోమెట్రిక్ తీసుకోవాలన్నారు.

నేడు సాగరంలో విజయీభవయాత్ర

సోమశిల: అనంతసాగరంలో బుధవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవయాత్రను నిర్వహిస్తారని జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, నాయకులు ఉరిబిండి ప్రభాకర్‌రెడ్డి, బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి నిర్వహించనున్న విజయీభవ యాత్రలో భాగంగా రూ.20 లక్షలతో నిర్మించిన పశువైద్యశాల భవన నిర్మాణంతో పాటు ఏడీఎఫ్ నేతృత్వంలో మాజీ జెడ్పీటీసీ దివంగత బుట్టి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల దాతృత్వంతో రూ.15 లక్షలతో నిర్మించిన బస్టాండ్ భవన నిర్మాణ ప్రారంభిస్తారన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త పీ రాందాస్ దాతృత్వంతో రూ.2.50 లక్షలతో నిర్మించిన 108 అంబులెన్స్ ఉద్యోగుల వసతిగృహ భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. రూ.35 లక్షల నిర్మించిన సచివాలయ భవనం, రూ.37.50 లక్షలతో నిర్మించిన మేకపాటి గౌతమ్‌రెడ్డి జిల్లా ప్రజాపరిషత్ అతిథి గృహ భవనాలను ప్రారంభిస్తారని, మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో మత్స్యకార కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన కార్యకర్తలతో మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: దశాబ్దాలుగా టీడీపీ కార్యకర్తలుగా ఉన్న కావలి మండలం చెన్నాయపాళెం పెద్దపట్టపుపాళెం పంచాయతీకి చెందిన మత్స్యకార కుటుంబాలు మంగళవారం రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. దగదర్తి మండలం దామవరంలోని బీద ఫ్యాక్టరీ కార్యాలయంలో మత్స్యకార కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఎంపీ, ఎమ్మెల్యేలు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు.

డీటీ బాధ్యతల స్వీకరణ

ఉదయగిరి: డిప్యూటీ తహసీల్దార్‌గా పి.కృష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న డీటీ ఫాజిహాను సీతారామపురం బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో చేజర్ల డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న కృష్ణ ఇక్కడ నియమితులయ్యారు.

పశుసంవర్ధక సహాయకుల నియామకం

వరికుంటపాడు: మండలంలోని పలు గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న పశుసంవర్థక శాఖ సహాయకులను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, వరికుంటపాడు, కాంచెరువు సచివాలయాలకు నియమించగా కాంచెరువు సహాయకులు జాయినింగ్ కావాల్సి ఉందన్నారు. పెద్దిరెడ్డిపల్లికి ఏసు మోహన్, వరికుంటపాడుకు సుబ్బారాయుడు విధుల్లో చేరారని మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి ఎస్‌వీఎస్ రాఘవేంద్రశర్మ మంగళవారం తెలిపారు. సహాయకులు పాడి రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కార్యాచరణ



అల్పాహార విందులో నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలతో పాటు అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ సిద్ధం చేసుకుందామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులతో అల్పాహార సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని సచివాలయాల్లోని రిజిస్టర్‌లో నమోదు చేయించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. 19వ వార్డులో పార్కు నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయిస్తానని, చెరువు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. దీనిపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, 19వ వార్డు కౌన్సిలర్ కొండా స్వరూపరాణి, క్లస్టర్ ఇన్‌చార్జిలు వెంకటరమణ, శ్రీకాంత్, వంశీ, రఫీ, చిన్నయ్య, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

రూ.2.15 కోట్లతో మినీ స్ప్రింక్లర్లు



స్ప్రింక్లర్లతో పంటకు నీరు అందజేస్తున్న దృశ్యం

కావలి: కావలి నియోజకవర్గంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2.15 కోట్లు విలువ చేసే మినీ స్ప్రింక్లర్లను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి రూ.1.75 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చింది. నియోజకవర్గంలోని 175 మంది రైతులకు 240 మినీ స్ప్రింక్లర్లను 195.51 హెక్టార్లలో పంటలు సాగు చేయడానికి మంజూరైంది. వీటి ద్వారా నీటి పంపిణీ ఎల్లప్పుడూ సజావుగా సాగుతోంది. రైతులు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థతో తక్కువ నీటితో ఎక్కువ పంటలను ఉత్పత్తి చేయవచ్చు. దీని వల్ల నీటి పొదుపుతో పాటు పంటల సాగుకయ్యే ఖర్చు కూడా తగ్గుతోంది. రైతులు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థతో తక్కువ నీటితో ఎక్కువ పంటలను ఉత్పత్తి చేయొచ్చు. ఒక్కసారి వాటిని బిగించుకుంటే పంట సాగు ముగిసే వరకు కూడా మార్చాల్సిన అవసరం ఉండదన్నారు. అన్ని రకాల నేలల్లో ఏర్పాటు చేసుకునే సౌలభ్యం ఉన్న స్ప్రింక్లర్లు వల్ల మొక్కకు అవసరాన్ని బట్టి నీటిని ఆదా చేస్తోంది.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



విజేతలైన విద్యార్థులకు హెచ్‌ఎం ద్వారా బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు: రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని, తమ పెద్దలకు సైతం విద్యార్థులు నిర్లక్ష్య ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను వివరించాలని ఆత్మకూరు రవాణాశాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల రవాణాశాఖ, ఆర్టీసీ సంయుక్తంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన వారికి మంగళవారం బహుమతులు అందజేశారు. ఎంవీఐ రాములు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురైతే కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవడంతో పాటు క్షతగాత్రులై శాశ్వతంగా మంచానికే పరిమితమైన వారు ఉన్నారని, దీంతో వారి కుటుంబ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందన్నారు. కేవలం జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునని ఆయన సూచించారు. విద్యార్థులకు ఆర్టీసీ డీఎం కరీమున్నీసా, హెచ్‌ఎం అనంతలక్ష్మి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సీఐ కల్పనారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయసంకల్ప ప్రచార యాత్రకు నీరాజనం



యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు

సీతారామపురం(ఉదయగిరి): ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి, సింగారెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ విజయసంకల్ప ప్రచార యాత్ర నిర్వహించారు. దారి పొడవునా పూలవర్షం కురిపిస్తూ జనం నీరాజనాలు పలికారు. మహిళలు బొట్టు పెట్టి హారతులిచ్చారు. యాత్రకు ముందు భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి ప్రచార రథంపై గ్రామాల్లో పర్యటించి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉండి వారి కష్టనష్టాల్లో భాగస్వామిని అవుతానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా భారీ మెజారిటీతో ఎగరాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. రెండేళ్లు కరోనాతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన 99.5 శాతం హామీలు నెరవేర్చి దేశ చరిత్రలోనే చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రిగా జగనన్న పేరు పొందారన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మించి ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాల్, మాజీ ఎంపీపీ కె. జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీలు సీహెచ్ వెంకటమ్మ, కాశీం పీరా, ఖాజావలి, సర్పంచ్ సీహెచ్ దుర్గ ప్రసాద్ తరదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యనారాయణస్వామి వ్రతం



సంగం: సంగంలోని నిమ్మతోపు సెంటర్ ఎస్సీ కాలనీలో ఉన్న మాతమ్మ ఆలయం వద్ద రమాదేవి సమేత సత్యనారాయయస్వామి వ్రత పూజలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా అర్చకులు స్వామి అమ్మవార్లను పరిమళ పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.